


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 114 | శనివారం 20 - 12 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 114 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 20 SATURDAY DECEMBER 2025 PAGES : 8 Rs :2-00

# ఇంటికొక ఉద్యోగి ఉండాలన్నదే చంద్రబాబు సంకల్పం: మంత్రి బాల వీరాంజనేయస్వామి

- ఇంటికొక ఉద్యోగి ఉండాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు సంకల్పం
- రూ.143 కోట్లతో హాస్టళ్లకు మరమ్మతులు
- సాంఘిక సంక్షేమ శాఖలో విప్లవాత్మక మార్పులు



రాయల్ జర్నలిజం (బాపట్ల)డిసెంబర్ 19 : పేద విద్యార్థుల విద్య, ఆరోగ్యం, సంక్షేమంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్ ప్రత్యేక శ్రద్ధ పెట్టారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. శుక్రవారం నాడు బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గం బల్లికురవ మండలంలోని వైదన గ్రామంలో మంత్రులు డా.డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవికుమార్ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా రూ.73 లక్షలతో ఆధునీకరించిన సాంఘిక, సంక్షేమ బాలుర వసతి గృహాన్ని మంత్రులిద్దరూ ప్రారంభించి సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఆ తరువాత వైదన గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించిన డ్రైనేజీ సైడ్ కాలువలను ప్రారంభించారు. అనంతరం మండల పరిషత్ పాఠశాలలో రూ.10 లక్షలతో నిర్మించిన ప్రహరీ గోడనూ ప్రారంభించారు. అదే గ్రామంలో దాతల సహకారంతో



రూ.50 లక్షలతో నిర్మించిన ముస్లిం కమ్యూనిటీ హాలును ప్రజలకు అంకితం చేశారు. అనంతరం వైదన మండల పరిషత్ పాఠశాలలో 199 మంది విద్యార్థులకు దాతల సహాయంతో ఉచితంగా సైకిళ్లను మంత్రులు డోలా, గొట్టిపాటి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ సాంఘీక, సంక్షేమ హాస్టళ్ల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సాంఘిక సంక్షేమ శాఖలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని, చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా రూ.143 కోట్లతో హాస్టళ్లకు మరమ్మతులు చేశామన్నారు. పేద విద్యార్థుల విద్య, ఆరోగ్యం, సంక్షేమంపై సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్ ప్రత్యేక శ్రద్ధ పెట్టారని అన్నారు. విద్యార్థులకు ఇచ్చే యూనిఫామ్, స్కూల్ బ్యాగ్ నుంచి పుస్తకాల వరకు ప్రతిదీ మంత్రి లోకేష్ స్వయంగా పరిశీలిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని తెలిపారు. ప్రతి ఇంటి నుంచి ఒకరు ఉద్యోగం సాధించాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు సంకల్పమమని మంత్రి స్వామి అన్నారు. దాతల సహకారంతో అద్దంకి నియోజకవర్గంలో 5 వేల మందికిపైగా విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ కి ఈ సందర్భంగా మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి అభినందనలు తెలిపారు.

# రాజమండ్రిలో మంత్రి నారా లోకేశ్ పర్యటన... నన్నయ వర్సిటీ నూతన భవనాల ప్రారంభం

- రాజమండ్రిలో పర్యటించిన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్
- నన్నయ్య వర్సిటీలో రూ.34 కోట్లతో నూతన భవనాల ప్రారంభం
- ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం
- ఇన్నోవేషన్ హబ్, అంతర్జాతీయ స్టడీస్ సెంటర్లను ప్రారంభించిన మంత్రి
- ప్రభుత్వం, పూర్వ విద్యార్థులు, సీఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులు



అమరావతి: రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ శుక్రవారం రాజమండ్రిలో విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ, చారిత్రక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. విద్యారంగంలో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

**నన్నయ్య వర్సిటీలో నూతన భవనాలు**

మంత్రి లోకేశ్ ఆదికవి నన్నయ్య యూనివర్సిటీని సందర్శించారు. అక్కడ రూ.34 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన మూడు భవనాలను లాంఛనంగా ప్రారంభించారు. యూనివర్సిటీ ప్రాంగణానికి చేరుకున్న మంత్రికి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎస్. ప్రసన్న శ్రీ, ఇతర అధికారులు ఘనస్వాగతం పలికారు. అనంతరం మంజీరా బ్లాక్ పేరుతో నిర్మించిన పరీక్షల భవనం, గౌతమి బ్లాక్ పేరుతో ఏర్పాటు చేసిన కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ భవనం, ఇంద్రావతి బ్లాక్‌గా నామకరణం చేసిన స్కూల్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ భవనాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాలను ఆవిష్కరించారు.

**ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీలో అభివృద్ధి పనుల పరంపర**

నన్నయ్య విశ్వవిద్యాలయం కార్యక్రమానికి ముందు మంత్రి లోకేశ్ రాజమండ్రి ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలను సందర్శించారు. కళాశాలలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. తొలుత కళాశాల ప్రధాన ద్వారం వద్ద నూతన లోగోను ఆవిష్కరించారు. అనంతరం పూర్వ విద్యార్థులు, ప్రభుత్వ సహకారంతో నిర్మించిన స్కూల్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ బ్లాక్‌ను ప్రారంభించారు. ఆ తర్వాత 'హై-గ్లో ల్యాబ్ ఆన్ వీల్స్' సైన్స్ ప్రాజెక్టును పరిశీలించి, విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థుల్లో నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించే ందుకు ఏర్పాటు చేసిన ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ హబ్‌ను కూడా మంత్రి ప్రారంభించారు. వందేమాతరం ఉద్యమంలో కళాశాల పోషించిన చారిత్రక పాత్రకు గుర్తుగా ఏర్పాటు చేసిన 'వందేమాతరం మూవ్‌మెంట్ మెమోరియల్'ను, సైన్స్ బ్లాక్ వద్ద వందేమాతరం పార్కును ఆయన ఆవిష్కరించారు. విదేశీ విద్యార్థుల పరిశోధనల కోసం నిర్మించిన సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ స్టడీస్ అండ్ రీసెర్చ్ భవనాన్ని ప్రారంభించి, అంతర్జాతీయ విద్యార్థులతో సంభాషించారు. అనంతరం జాతీయ,రాష్ట్రస్థాయిలోక్రీడల్లోరాణించినవిద్యార్థులను అభినందించారు.

**అభివృద్ధికి ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం**

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల అభివృద్ధిలో ప్రభుత్వం, పూర్వ విద్యార్థులు, కార్పొరేట్ సంస్థల భాగస్వామ్యాన్ని మంత్రి లోకేశ్ అభినందించారు. రాజమండ్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (రుడా) నిధులతో రూ.32 లక్షలతో ప్రధాన ద్వారం, పూర్వ విద్యార్థి నున్న తిరుమల రావు, రూసా సహకారంతో రూ.70 లక్షలతో కామర్స్ బ్లాక్, మరో పూర్వ విద్యార్థి డాక్టర్ ఏవీఎస్ రాజు సహకారంతో రూ.11 లక్షలతో అంతర్జాతీయ స్టడీస్ సెంటర్ నిర్మించినట్లు అధికారులు వివరించారు. హన్స సొల్యూషన్స్ సంస్థ సీఎస్ఆర్ నిధుల కింద రూ.1.2 కోట్లతో ఇన్నోవేషన్ హబ్‌ను నిర్మించగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో ఏఐ-డ్రైవన్ డిజిటల్ క్లాస్‌రూమ్‌లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, కళాశాల విద్య కమిషనర్ నారాయణ భరత్ గుప్తా, జేసీ వై. మేఘా స్వరూప్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. రామచంద్రరావు, యూనివర్సిటీ ఉన్నతాధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రముఖ శిల్పి, పద్మభూషణ్ రామ్ వంజీ సుతార్ మృతిపై కేసీఆర్ సంతాపం



హైదరాబాద్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహ రూప శిల్పి, పద్మభూషణ్ పురస్కార గ్రహీత రామ్ వంజీ సుతార్ మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. రామ్ సుతార్ శిల్ప కళా రంగంలో ఒక కోహినూర్ వజ్రం లాంటి వారని కేసీఆర్ కొనియాడారు. "ప్రపంచ ప్రఖ్యాత శిల్పి అయిన రామ్ సుతార్ సేవలను, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ రూపంలో తెలంగాణ రాష్ట్రం వినియోగించుకోవడం గర్వకారణం. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో, అత్యంత సుందరంగా అంబేద్కర్ సూర్తేద్రూపాన్ని 125 అడుగుల ఎత్తులో తీర్చిదిద్దిన ఆయన తెలంగాణ ప్రజల హ ృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారు" అని అన్నారు.ప్రముఖుల విగ్రహాలకు తన అదుతేమైన ప్రతిభతో రూపం పోసిన రామ్ సుతార్ మరణం శిల్పకళా రంగానికి తీరని లోటని కేసీఆర్ విచారం వ్యక్తం చేశారు. నిండు నూరేళ్ల జీవితాన్ని పరిపూర?ంగా గడిపిన రామ్ సుతార్ కుటుంబ సభ్యులకు ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ప్రజావాణి సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపొందించాం: మల్లు భట్టి విక్రమార్క

**ప్రజావాణికి స్పందన లేదని విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని విమర్శ**

హైదరాబాద్: రాష్ట్రంలోని వివిధ వర్గాల నుంచి వస్తున్న సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందించి, అన్ని శాఖలతో సమన్వయం చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. బేగంపేటలోని ప్రజాభవన్‌లో జరిగిన రాష్ట్రస్థాయి ప్రజావాణి రెండో వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ప్రజావాణి ఇన్‌ఛార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు. పలువురు లబ్ధిదారులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సందరంగా ఆయన మాట్లాడుతూ, ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా సమస్యల పరిష్కారమే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయమని అన్నారు. ప్రజావాణి ప్రారంభించిన రెండేళ్లలో ఇప్పటి వరకు 74 శాతం ఫిర్యాదులు పరిష్కరించామని వెల్లడించారు. ప్రజావాణికి స్పందన లేదని విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆయన ఆక్షేపించారు. ఎన్ని దుష్ప్రచారాలు చేసినా ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అధికారానికి దూరమైన బీఆర్ఎస్ ఎన్ని విమర్శలు చేసినా తాము మరింత ముందుకు వెళతామని ఆయన అన్నారు. పోరాడి తెచ్చుకున్న




తెలంగాణలో వనరులు ప్రజలకు ఉపయోగపడేలా క ృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజావాణిని విజయవంతం చేసిన వారికి ఆయన అభినందనలు తెలియజేశారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం..

హైదరాబాద్: తెలంగాణలో సంచలనం స ృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు, మాజీ ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్‌రావు కస్టడీని సుప్రీంకోర్టు ఈనెల 25 వరకు పొడిగించింది. విచారణకు ఆయన ఏమాత్రం సహకరించడం లేదని ప్రత్యేక దర్యాప్తు బ ృందం (సిట్) సమర్పించిన నివేదికను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసుపై జస్టిస్ బీవీ నాగరత్న నేత ృత్వంలోని ధర్మాసనం ఈరోజు విచారణ చేపట్టింది. గతంలో సుప్రీంకోర్టు ఆదేశాలతో డిసెంబర్ 12న ప్రభాకర్‌రావు లొంగిపోయిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి వారం రోజుల పాటు ఆయన్ను విచారించిన సిట్, కస్టోడియల్ రిపోర్టును కోర్టుకు సమర్పించింది. నిందితుడు విచారణలో కీలక సమాచారం ఇవ్వకుండా, దర్యాప్తునకు సహకరించడం లేదని సిట్ తరఫు న్యాయవాది కోర్టుకు వివరించారు. కేసులో మరింత లోతుగా దర్యాప్తు చేసేందుకు మరోసారి కస్టోడియల్ విచారణ అవసరమని అభ్యర్థించారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం, సిట్ అభ్యర్థనను అంగీకరించింది. ఈనెల 25 వరకు ప్రభాకర్‌రావును సిట్ కస్టడీకి అప్పగిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో ఈ కేసులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే ప్రజా దర్బార్ :వేగేశన

**రాయల్ జర్నలిజం (బాపట్ల), డిసెంబర్ 19**



బాపట్ల పట్టణం మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో బాపట్ల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ - సీవీఏపీ (పీ-4) కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ప్రజా దర్బార్ (గ్రీవెన్స్) కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ప్రజల వద్ద నుండి పిర్యాదులు, వినతులు స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ రెవిన్యూ శాఖకు సంబంధించి భూ వివాదాలు, సివిల్ కేసులకు సంబంధించి ఆస్తి తగాదాలు, కుటుంబ సమస్యలు, వివిధ దీర్ఘకాలిక అపరిష్కృతంగా ఉన్న సమస్యల గురించి అర్జీలు ప్రతి వారం ప్రజా దర్బార్ (గ్రీవెన్స్) లో వస్తున్నాయని చెప్పారు. సాధ్యమైనంత వరకు 70 శాతం మేర ఆర్థిక పరంగా లేని సమస్యలను పరిష్కరిస్తున్నట్లు ఆయన వివరించారు. ప్రజా దర్బార్ (గ్రీవెన్స్) కు విశేష స్పందన లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ, మండల టిడిపి అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, ముక్కామల శివ, మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథరెడ్డి, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్లుగా బ్యాంకు ఖాతాలు వినియోగించకుంటే ఆర్.బి.ఐ ఖాతాలోకి వెళ్ళిపోతుంది



రాయల్ జర్నలిజం (బాపట్ల)డిసెంబర్ 19 : మనుగడలో లేని బ్యాంక్ ఖాతాల నుంచి నగదును తిరిగి తీసుకోవడానికి ఆర్.బి.ఐ అనుమతులు ఇచ్చిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. మీ డబ్బు-మీ హక్కు పేరుతో యూనియన్ బ్యాంక్ రూపొందించిన గోడ పత్రాలను శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. బ్యాంకు ఖాతాలను పదేళ్లుగా వినియోగించకుండా నిలిపివేస్తే ఆ ఖాతాలలోని నగదు ఆర్.బి.ఐ ఖాతాలోకి వెళ్ళిపోతుందని కలెక్టర్ చెప్పారు. అలాంటి ఖాతాలలో నిల్వ ఉన్న నగదు బాపట్ల జిల్లాలో వ్యక్తిగత ఖాతాలకు చెందిన సొమ్ము రూ. 29.87 కోట్లు కాగా, వివిధ సంస్థలకు చెందినవి రూ. 2.50 కోట్లు ఉందన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు చెందిన నగదు రూ. 1.60 కోట్లు ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని బ్యాంకులలో ఈ నగదు రూ. 33 కోట్లకు చేరిందన్నారు. వీటిని పొందడానికి కేవైసీ తో పాటు సంబంధిత ధ్రువీకరణ పత్రాలు అందిస్తే మీ ఖాతాలకు నగదు తిరిగి చేరుతాయన్నారు. జిల్లా ప్రజలు ఈ విషయాలను గమనించి, నిలిచిపోయిన ఖాతాల నుంచి మీ సొమ్మును తిరిగి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ డి ఎం శివకృష్ణ, పరిశ్రమల శాఖ మేనేజర్ రామకృష్ణ, డి ఎల్ డి వో పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

# వైభపేతంగా కామాక్షి ఏకాంబరేశ్వర గోమాత కళ్యాణం

**రాయల్ జర్నలిజం (బాపట్ల), డిసెంబర్ 19**

బాపట్ల మహర్షి ఆశ్రమ గోశాల్లో కామాక్షి ఏకాంబరేశ్వర గోమాత కళ్యాణం వైభోపేతంగా నిర్వహించారు.గోపూజ సర్వదేవత క్షేత్రపాలక హెూమం, పూర్ణాహుతి మహాన్యాస పూర్వక ఏక వారాభిషేకం, అనంతరం గోమాత కల్యాణం జరిగింది. గోమాత కళ్యాణ అనంతరం భక్తులకి మహా ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. గోమాత కళ్యాణోత్సవానికి గుడివాడ లలిత త్రిపుర సుందరి పేట అధిపతులు శ్రీశ్రీ శ్రీ స్థైర్యానంద సరస్వతి స్వామివారి ఆధ్వర్యంలో వేలాదిమంది భక్తులు పాల్గొని తిలకించారు. ఈ కార్యక్రమానికి శ్రీరామ పారాయణ సేవా సమితి సభ్యులు సంపత్ గణపతి పరివార్ సభ్యులు బి.బాబు నాగేంద్ర, బి .ఎస్.నారాయణ బట్టు, తాండ్ర ఫణి ప్రకాష్ శర్మ, మామిడి రాజశేఖర్,మామిడి రమేష్, అంజనీ సురేష్ గాంధీ, శ్రీనివాస్ వెలగా గోపీచంద్ ,కిషోర్ సాంబశివరావు, భ్రమరాంబ, వెంకట పద్మావతి,ప్రసన్న దేవి,భాగ్యలక్ష్మి,యామిని,జ్యోతిర్మయి,సరిత, ఉష, లక్ష్మి ప్రభావతి, లలిత లక్ష్మీ



కుమారి వేలాది మంది భక్తులు పాల్గొని జయప్రదం చేశారు.

# ఉరికంబాన్ని ముద్దాడిన అమరవీరులు రాంప్రసాద్ బిస్మిల్, అష్ఫాఖుల్లా ఖాన్



**రాయల్ జర్నలిజం(బాపట్ల), డిసెంబర్ 19**

భారతదేశ స్వాతంత్ర్య సముపార్జన కోసం హిందుస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్ అనే విప్లవ సంస్థను స్థాపించి నవ్వుతూ ఉరికంబాన్ని ముద్దాడిన అమర వీరులు రాంప్రసాద్ బిస్మిల్ అని సాహితీ భారతి ఉపాధ్యక్షులు మర్రి మాల్యాద్రి రావు కొనియాడారు. బాపట్ల జమేదారు పేటలోని సాహితీ భారతి కార్యాలయంలో శుక్రవారం జరిగిన రాంప్రసాద్ బిస్మిల్ 98వ వర్ధంతి సభకు మాల్యాద్రి రావు అధ్యక్షత వహించారు. స్వాతంత్ర్య సమరం కోసం ఆయుధ సంపత్తిని సమకూర్చుకోటానికి ఉత్తర ప్రదేశ్ లోని కాకోరి స్టేషన్లో రైలు దోపిడీ చేసి బ్రిటిష్ ప్రభుత్వం వారు తీసుకెళ్తున్న ధనాన్ని దోచుకోవటం జరిగిందన్నారు. ఈ ప్రయత్నంలో రాంప్రసాద్ బిస్మిల్ తో పాటు అష్ఫాఖుల్లా ఖాన్ చంద్రశేఖర్ ఆజాద్ రాజేంద్రనాథ్ లహరి రోషన్ సింగ్ తదితరులు పాల్గొన్నారన్నారు. చంద్రశేఖర్ ఆజాద్ తప్ప మిగిలిన దేశభక్తులందరినీ 1927 వ సంవత్సరం డిసెంబర్ 19వ తారీఖున వివిధ జైళ్లల్లో ఉరి తీశారని తెలియచేశారు. సాహితీ భారతి కోశాధికారి ఆదమ్ షఫీ మాట్లాడుతూ స్వాతంత్రం కోసం తొలిసారి ఉరికంబాన్ని ఎక్కిన తొలి ముస్లిం అమర వీరులు అష్ఫాఖుల్లా ఖాన్ అని తెలియజేశారు . రాంప్రసాద్" మేరా రంగ్ దే బసంతి" అనే పాటతో నాటి యువతలో దేశభక్తిని ప్రేరేపించారన్నారు. రాంప్రసాద్ బిస్మిల్, అష్ఫాఖుల్లా ఖాన్ లు గొప్ప సాహితీ వేత్తలని తెలియజేశారు.ఈ సభలో రావూరి నరసింహ వర్మ,ఎం.జాకబ్ కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీ రామ చంద్రమూర్తి, కె కాళిదాసు తదితరులు మాట్లాడారు . అనంతరం రాంప్రసాద్, అష్ఫాఖుల్లా ఖాన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# కొత్తపేట మండలం పలివెలలో ఎమ్మెల్యే బండారు ప్రజాదర్బార్...



కూటమి ప్రభుత్వం యొక్క ప్రజాపాలనకు దర్పణంగా ప్రజా దర్బార్ కార్యక్రమం నిలుస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. కొత్తపేట మండలం పలివెల గ్రామ ంలో శుక్రవారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రజాదర్బార్ నిర్వహి ంచారు.ఈ కార్యక్రమానికి పలివెల చుట్టుపక్కల నుంచి అశేష సంఖ్యలో ప్రజలు తరలివచ్చి ఎమ్మెల్యేకు వినతులు అందజేశారు. వాటిని పరిశీలించిన ఎమ్మెల్యే పలు సమస్యలను సత్వరమే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. ప్రజల నుంచి అందిన వినతులను అధికారులు వెంటనే పరిశీలించి, పరిష్కరించాలని ఆయన సూచించారు. పలివెలకు సంబంధించి జూనియర్ లైన్ మెన్ ను నియమించాలని గ్రామస్తులు ఎమ్మెల్యేని కోరారు. ఆయన ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గ్రామాల్లో పలు రహదారులు, డ్రైనేజీల నిర్మాణం చేయాలని పలువురు అర్జీలు సమర్పించారు. తప్పకుండా పరిష్కరిస్తానని ఆయన తెలిపారు. కాలువల్లో సెప్టిక్ ట్యాంకుల వ్యర్థాలను కలిపివేస్తూ ఉండటంతో స్నానాలకు ఇబ్బందిగా ఉంటుందని పలువురు ఎమ్మెల్యే వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. అలా జరగకుండా అధికారులు చర్యలు తీసుకునేలా ఆదేశాలను ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా మొత్తం 385 వినతులు అందాయి.ఈ కార్యక్రమంలో కూతమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చలమలశెట్టి ఆమరణ దీక్షకు విశేష స్పందన

## రెండవ రోజుకు చేరిన దీక్ష



ఏలూరు జిల్లా

బాపులపాడు మండలం మల్లవల్లి ఏపీఐఐసీ లో భూములు కోల్పోయిన రైతుల కోసం బాపులపాడు గ్రామ పంచాయతీ లో దారుణంగా పెంచిన ఇంటిపన్నుల తగ్గింపు కోసం గన్నవరం నియోజకవర్గ జన సేన పార్టీ సమన్వయ కర్త చలమలశెట్టి రమేష్ బాబు తీసుకున్న ఆమరణ దీక్ష చేపట్టిన నిర?యం సరైందేనని ఆయన అభిమానులు ఆందోళన చెందుతున్నారు. శుక్రవారం నాటికి రెండవరోజుకు చేరుకున్న ఆమరణ నిరాహారదీక్ష కు మద్దతుగా పలువురు మద్దతు తెలియజేస్తున్నారు.అనేక సంవత్సరాలుగా పరిష్కారం కాని సమస్యలు తీవ్ర మనోవేదన పడుతున్న బాధితులు.ఇచ్చిన మాట నిలబెట్టుకోమని ప్రభుత్వానికి అనేక సార్లు సంవత్సరాలు తరబడి విజ్ఞప్తి చేస్తున్నా కూడా స్పందించక పోయేసరికి చలమలశెట్టి ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. శుక్రవారం అన్ని పార్టీల నాయకులు స్వయంగా వచ్చి తమ తమ మద్దతు ప్రకటించారు. మద్దతు ప్రకటించిన వారిలో ఏ ఐ సి సి సభ్యురాలు సుంకర పద్మశ్రీ మాట్లాడుతూ అపరిష్కృతంగా సంవత్సరాల తరబడి ఉన్న ఈ సమస్యకు స్పందించి చలమలశెట్టి రమేష్ బాబు చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షకు మద్దతు ప్రకటించారు. అలాగే విజయా డెయిరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు వారి మిత్రబృందం మద్దతు ప్రకటించారు. పెదపాడు మండల వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అప్పన ప్రసాద్ దీక్ష చేస్తున్న రమేష్ బాబు కు పూల దండ వేసి తన మద్దతు ప్రకటించారు.అలాగే స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్ తన సంఘీభావాన్ని ప్రకటించారు.మానవతా స్వఛ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మారుబోయిన కోటేశ్వరరావు సభ్యులు నిరాహార దీక్ష శిబిరం వద్దకు వచ్చి మద్దతు ప్రకటించారు. తెలుగు దేశం పార్టీ నాయకులు వేగిరెడ్డి పాపారావు,వేములపల్లి శ్రీనివాసరావు, గుండపనేని ఉమా ప్రసాద్,తదితరులు వచ్చి తమ తమ మద్దతు ప్రకటించారు. హనుమాన్ జంక్షన్ ఎస్ ఐ వెలుగుల సురేష్ దీక్షా శిబిరం వద్దకు వచ్చి అమరణ నిరాహార దీక్ష విరమించుకోవాలని కోరారు.మిత్రులు, స్నేహితులు, లయన్స్ క్లబ్ సభ్యులు, అభిమానుల తో పాటు వీర మహిళలు, కార్యకర్తలు,పవన్ కళ్యాణ్ అభిమాన సంగం నాయకులు వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చారు.



# ఆక్వా డిజిటల్ ట్రేసబులిటీ ప్రాజెక్ట్ లో... అధికారుల నిర్లక్ష్యం: గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము


## క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సమస్యలు పరిష్కరించాలని ఆదేశించిన:కలెక్టర్ బాలాజీ

గుడివాడ డిసెంబర్ 19: ఆక్వారంగా అభివృద్ధికి కూటమి ప్రభుత్వం నందివాడ మండలంలో పైలెట్ ప్రాజెక్ట్ గా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆక్వా డిజిటల్ ట్రేసబులిటీ ప్రాజెక్ట్ నమోదులో అధికారులు ప్రణాళిక లేకుండా పనిచేస్తున్నారని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. డిఆర్సి సమావేశంలో గుడివాడ నియోజకవర్గ సమస్యలను ఎమ్మెల్యే రాము ప్రస్తావించారు.కృష్ణా జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలోని జిల్లా పరిషత్ సమావేశం హాల్లో జిల్లా సమీక్ష మండలి సమావేశం(డి.ఆర్.సి) సమావేశం శుక్రవారం సాయంత్రం జరిగింది. జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఉప్పాల హారిక, రాష్ట్ర 20 సూత్రాల అమలు కార్యక్రమ చైర్మన్ లంకా దినకర్, జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్... నేతృత్వంలో జరిగిన సమావేశంలో సహచార ఎమ్మెల్యేలతో కలిసి గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొన్నారు.సమావేశంలో గుడివాడ నియోజకవర్గ పరిధిలోని ఆర్ అండ్ బి, హౌసింగ్, ఆక్వా, ఇతర సమస్యలను ఇన్చార్జి మంత్రి మరియు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే రాము తీసుకువెళ్లారు. సమావేశంలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ తుఫాను భయంతో పక్వానికి రాకుండానే కోతలు మొదలుపెట్టడంతో, ధాన్యం కొనుగోల్లలో సమస్యలు




తలెత్తేయన్నారు. కొన్నిచోట్ల ధాన్యం కొనుగోళ్లలో మిల్లర్లే సమస్యలు సృష్టించారని సమావేశంలో ఎమ్మెల్యే రాము అన్నారు. అధికారుల సహాయంతో వ్యాగన్లు పెట్టి ఇతర జిల్లాలకు ధాన్యం తరలించామని, వచ్చే సీజన్లో సమస్యలు తలెత్తకుండా ముందస్తుగానే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు.ఆక్వా రంగ ప్రోత్సాహగానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆక్వా డిజిటల్ ట్రేసబులిటీ ప్రాజెక్ట్ నమోదుకు అప్సడా రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని సాక్షాత్తు సీఎం చంద్రబాబు నేరుగా చెబుతున్నారన్నారు. అధికారుల సరైన ప్రణాళిక లేకపోవడంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ మందకోడిగా జరుగుతుందని, అధికారుల నిర్లక్ష్యానికి ప్రాజెక్ట్ మనుగడే ప్రశ్నార్థకం అయ్యే పరిస్థితి తలెత్తుతుందని ఎమ్మెల్యే రాము అన్నారు. మత్స్య శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడిన కలెక్టర్ బాలాజీ... క్షేత్రస్థాయిలో పర్యటించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఏడాదికితం తుఫాను సమయంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టిన అత్యవసర వర్కులకు సంబంధించిన నిధులను ఇప్పటివరకు మంజూరు చేయలేదని ఎమ్మెల్యే రాము ప్రశ్నించారు. ప్రజల సమస్యలపై ముందుకు వచ్చి వర్కులు చేసిన వారిని ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. అత్యవసర వర్కులు చేపట్టిన వారికి నిధులు విడుదల చేయాలని అధికారులను కలెక్టర్ బాలాజీ ఆదేశించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు వర్ల కుమార్ రాజా, కాగిత కృష్ణ ప్రసాద్, బోడే ప్రసాద్, మండలి బుద్ధ ప్రసాద్, ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వర రావు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జొన్నాడ-రావులపాలెం గౌతమి వంతెనల తనిఖీలు



డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా లో గౌతమీ నదిపై ఆలమూరు మండలం జొన్నాడ- రావులపాలెం మధ్యగల కొత్త,పాత వంతెనల గడ్డర్స్ పనితీరును శుక్రవారం సాంకేతిక బృందం తనిఖీలు చేపట్టింది. ఏడాదికోసారి ఈ తనిఖీలు నిర్వహిస్తుంటారు.ప్రత్యేక యంత్రాల సాయంతో వంతెనల అడుగుభాగానికి వెళ్లి పిల్లర్స్ పై అమర్చిన గడ్డర్స్ పనితీరును తనిఖీలు చేపట్టారు. వాహనాలు ప్రయాణించే సమయంలో వీటి కదలికలు(యాక్సన్) ఎలా ఉన్నాయన్నది గుర్తిస్తారు.ఎక్కడైనా లోపాలుంటే వాటిని మరమత్తులు చేయడానికి ఈ తనిఖీలు దోహద పడతాయి. అందుకనే సాంకేతిక బృందం ప్రతి ఫిల్లర్ వద్ద అడుగుభాగానికి వెళ్లి ఈ గడ్డర్స్ పనితీరును పరిశీలించారు. వాటి కదలికలను ఫోటోలు, వీడియోలు చిత్రీకరించారు.ఈ తనిఖీల వివరాలను జాతీయ రహదారులు అథారిటీకి నివేదిక ఇస్తామని వాటి ఆధారంగా నిర్వహణ చేపడతారని ఆ బృంద ప్రతినిధులు పేర్కొన్నారు.గత కొద్దిరోజులుగా ఒడిస్సా రాష్ట్రం బరంపురం నుంచి ఇలా వంతెనలు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వారు వివరించారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# 325 డ్రైవర్ పోస్టులను భర్తీకి గ్రీన్ సిగ్నల్.. పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డుకు సుప్రీం కీలక ఆదేశం




హైదరాబాద్: తెలంగాణ పోలీస్ డ్రైవర్ ఉద్యోగాల నియామక ప్రక్రియలో కీలక మలుపు చోటుచేసుకుంది. డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్ గడువు ముగిసిన అభ్యర్థులను అనర్హులుగా ప్రకటించడాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది. హైకోర్టు తీర్పును కొట్టివేస్తూ.. మూడు నెలల్లోగా నియామక ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించింది.తెలంగాణ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (%ఝూప్రా=దీ%) చేపట్టిన డ్రైవర్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో కీలక మలుపు చోటుచేసుకుంది. పోలీస్ ట్రాన్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్, ఫైర్ సర్వీస్ డిపార్ట్‌మెంట్‌లలో 325 డ్రైవర్ పోస్టుల భర్తీకి సంబంధించి గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేసింది. జస్టిస్ అహసానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టిలతో కూడిన ధర్మాసనం ఈ నియామక ప్రక్రియను మూడు నెలల్లోపు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి, రిక్రూట్‌మెంట్ బోర్డుకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.ఈ వివాదానికి ప్రధాన కారణం నోటిఫికేషన్‌లో పేర్కొన్న 'డ్రైవింగ్ లైసెన్స్' నిబంధన. 2022లో విడుదలైన నోటిఫికేషన్ల ప్రకారం.. అభ్యర్థులకు దరఖాస్తు నాటికి కనీసం రెండేళ్ల పాటు నిరంతరంగా కొనసాగిన డ్రైవింగ్ లైసెన్సు ఉండాలనే షరతును బోర్డు విధించింది. అయితే లైసెన్సు గడువు ముగిసి, రెన్యువల్ చేయించుకోవడంలో జాప్యం జరిగిన అభ్యర్థులను బోర్డు అనర్హులుగా ప్రకటించింది. దీనిపై అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించగా.. మోటారు వాహన సవరణ చట్టం–2019 ప్రకారం గడువు ముగిసిన ఏడాదిలోపు రెన్యువల్‌కు అవకాశమున్నందున వారిని అనుమతించాలని హైకోర్టు తీర్పు ఇచ్చింది.హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన ఈ తీర్పును సవాలు చేస్తూ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. బోర్డు తరపు న్యాయవాదులు తమ వాదనలో ఒక కీలకమైన సాంకేతిక అంశాన్ని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. మోటారు వాహన చట్టం ప్రకారం రెన్యువల్‌కు గడువు ఉన్నప్పటికీ.. ఆ రెన్యువల్ అనేది దరఖాస్తు చేసుకున్న తేదీ నుంచి మాత్రమే వర్తిస్తుందని, పాత లైసెన్స్ గడువు ముగిసిన తేదీ నుంచి అది నిరంతరంగా కొనసాగినట్లు చట్టం పరిగణించదని వివరించారు. ఈ గ్యాప్ ఉన్న సమయంలో అభ్యర్థికి చెల్లుబాటు అయ్యే లైసెన్స్ లేనట్లేనని బోర్డు వాదించింది.ఈ వాదనలతో సుప్రీంకోర్టు ఏకీభవించింది. లైసెన్స్ గడువు ముగిసిన తర్వాత అది 'నిరంతరాయంగా' ఉన్నట్లు భావించలేమని స్పష్టం చేస్తూ హైకోర్టు తీర్పును రద్దు చేసింది. ఈ నిర్ణయంతో నోటిఫికేషన్ నిబంధనల ప్రకారం అర్హత సాధించిన అభ్యర్థులకు ఊరట లభించింది. దాదాపు రెండేళ్లుగా న్యాయపరమైన చిక్కుల్లో ఆగిపోయిన 325 డ్రైవర్ పోస్టుల భర్తీకి ఇప్పుడు మార్గం సుగమమైంది. అత్యున్నత న్యాయస్థానం విధించిన మూడు నెలల గడువులోగా నియామక పత్రాలు అందుతాయని అభ్యర్థులు ఆశిస్తున్నారు.

# ఆ జిల్లాకు మామూలు అదృష్టం కాదు కదా..




హైదరాబాద్: తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లాలో రూ.908.15 కోట్ల వ్యయంతో పీరియాడికల్ ఓవర్ హాలింగ్ (పీవోహెచ్) ప్రాజెక్టు ఏర్పాటుకు కేంద్రం అంగీకారం తెలిపింది. దీనికోసం 409 ఎకరాల భూమిని కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ప్రాజెక్టును మహబూబాబాద్‌లోనే ఏర్పాటు చేయాలని స్థానిక నాయకుల విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.908 కోట్లకు పైగా కేటాయించింది. త్వరలోనే సమగ్ర సర్వే నిర్వహించనున్నారు.కేంద్ర ప్రభుత్వం రోడ్డు, రైల్వేల విస్తరణ మీద దృష్టి సారించింది. వాటి అభివృద్ధి, కొత్త వాటి నిర్మాణం కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోంది. వందే భారత్ రైళ్ల కూడా భారీగా ఖర్చు పెడుతోంది. ఈ క్రమంలో కేంద్ర రైల్వే శాఖ తెలంగాణకు శుభవార్త చెప్పింది. ఆ జిల్లాలో పీరియాడికల్ ఓవర్ హాలింగ్ ప్రాజెక్టును ఏర్పాటు చేయడానికి అంగీకారం తెలిపింది. ఇందుకోసం ఆ జిల్లాలో 409 ఎకరాల భూమిని కేటాయిస్తూ.. ఉత్తర్వులు జారీ చేసింది.మహబూబాబాద్ జిల్లా ప్రజలకు శుభవార్త.. ఆ ఏరియాలో 409 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో.. రూ.908.15 కోట్ల ఖర్చుతో పీరియాడికల్ ఓవర్ హాలింగ్ ప్రాజెక్ట్ ఏర్పాటు కానుంది. దీనికి భూమిని కేటాయిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వరంగల్–మహబూబాబాద్ ప్రాంతాల మధ్యన ఈ ప్రాజెక్టును ఏర్పాటు చేస్తామని కేంద్ర ప్రభుత్వం గతంలోనే ప్రకటించడమే కాక దీనికి రూ.908.15 కోట్లను కేటాయించింది.వందే భారత్ మెగా మెయింటెనెన్స్ పీరియాడికల్ ఓవర్ హాలింగ్ ప్రాజెక్ట్‌ని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని నష్కల్ సమీపంలో ఏర్పాటు చేయాల్సిందిగా.. ఎంపీ కడియం కావ్య కోరారు. దీంతో ఈ ప్రాజెక్టు మహబూబాబాద్ నుంచి తరలిపోతుందని కొన్నాళ్ల పాటు జోరుగా ప్రచారం సాగింది. దీంతో విపక్ష పార్టీలు, విద్యార్థి, ప్రజా సంఘాలు ఆందోళనకు దిగాయి. వివాదం కాస్త పెద్దదిగా మారేందుకు అవకాశం ఉండటంతో వెంటనే అప్రమత్తమైన మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యే భుక్యా మురళీ నాయక్.. రంగంలోకి దిగారు. పీవోహెచ్‌ని మహబూబాబాద్‌లోనే ఏర్పాటు చేయాల్సిందిగా కోరి.. అందుకు గల అనుకూలమైన పరిస్థితులు, ప్రభుత్వ భూముల లభ్యత వివరాలను సీఎంకి అందించారు.వీరి విజ్ఞప్తి మీద సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం మహబూబాబాద్ ప్రాంతంలో పీవోహెచ్ ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేసింది. ఆపై ప్రాజెక్టుకు అవసరమైన భూమిని కేటాయించింది. ఈ మేరకు మహబూబాబాద్ దగ్గరలోని అనంతారం రైల్వే ట్రాక్ సమీపంలో మొత్తం 409.01 ఎకరాల భూమిని రైల్వే శాఖకు అప్పగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ చేశారు. రైల్వే పీవోహెచ్ ప్రాజెక్టుకు భూమి కేటాయించడంతో.. త్వరలోనే రైల్వే ఉన్నతాధికారులు సమగ్ర సర్వే నిర్వహించనున్నారు.

# 50 ఏళ్ల అనుబంధానికి ముగింపు.. నగరంలోని ఆ ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఇక కనిపించదు..




హైదరాబాద్: దక్షిమ మధ్య రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. నాంపల్లి రైల్వే స్టేషన్‌లో 50 ఏళ్ల నాటి పాత ఫుట్ ఓవర్ బ్రిడ్జిని కూల్చివేయాలని నిర్ణయించింది. శిథిలావస్థకు చేరుకున్న ఈ బ్రిడ్జి వల్ల ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలుగా తొలగించాలని భావిస్తున్నారు. డిసెంబర్ 20 నుంచి 23 మధ్య తొలగింపు పనులు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా భద్రతా ఏర్పాట్లు చేస్తామని అధికారులు తెలిపారు.రైల్వే స్టేషన్లలో సౌకర్యాలను మెరుగుపరచడం కోసం కేంద్ర రైల్వే శాఖ అమృత్ భారత్ స్టేషన్ పథకాన్ని అమలు చేస్తోంది. దీని ద్వారా రైల్వే స్టేషన్లలో అత్యాధునిక సౌకర్యాలు కల్పించడంతో పాటు పాత వాటిని అభివృద్ధి చేస్తున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న పలు రైల్వే స్టేషన్లను ఈ పథకానికి ఎంపిక చేశారు. తెలంగాణలో 42 స్టేషన్లు ఈ పథకం కింద ఎంపికవ్వగా.. ప్రస్తుతం వాటిల్లో పనులు శరవేగంగా సాగుతున్నాయి. రైల్వే స్టేషన్లలో మెరుగైన సౌకర్యాల కల్పనతో పాటుగా.. ప్రజలకు భద్రత కల్పించేందుకు కూడా కీలక చర్యలు తీసుకుంటున్నారు అధికారులు. ఈక్రమంలో నగరంలో సుమారు 50 సంవత్సరాల క్రితం నిర్మించిన పాత ఫుట్ ఓవర్ బ్రిడ్జిని కూల్చేసేందుకు అధికారులు రెడీ అవుతున్నారు.దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. ప్రయాణికులకు భద్రత కల్పించేందుకు గాను.. పాత, శిథిలావస్థకు చేరుకున్న నిర్మాణాలను తొలగిస్తోంది. దీనిలో భాగంగా.. హైదరాబాద్ నగరంలోని నాంపల్లి రైల్వే స్టేషన్‌లో.. బేగంపేట వైపు ఉన్న పాత ఫుట్ ఓవర్ బ్రిడ్జిని కూల్చివేయాలని ప్రణాళిక రెడీ చేసింది. శిథిలావస్థకు చేరుకున్న ఈ పాత బ్రిడ్జి వల్ల ఊహించని ప్రమాదం ఎదురయ్యే అవకాశాన్ని నివారించడానికి ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా దీన్ని కూల్చి వేయాలని నిర్ణయం తీసుకున్నారు.డిసెంబర్ 20 నుంచి 23 తేదీల మధ్య ఈ బ్రిడ్జిని తొలగిస్తారు. వంతెన తొలగింపు నేపథ్యంలో.. ప్రజలకు ఇబ్బంది కలగకుండా అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేయడమే కాక ఆంక్షలు అమలు చేస్తామని.. అలానే రైళ్ల కార్యకలాపాలు నియంత్రిస్తామని అధికారులు తెలిపారు. బ్రిడ్జి కూల్చివేత కోసం.. సంబంధిత రైల్వే విభాగంతో సమన్వయం చేసుకుని పనులు నిర్వహిస్తామని రైల్వే అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కలిగే తాత్కాలిక అసౌకర్యానికి విచారం వ్యక్తం చేసిన రైల్వే అధికారులు.. ప్రజల నుంచి సహకారం కోరుతున్నారు.సుమారు 5 దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జి.. నగరంలోని రెడ్ హిల్స్ ప్రాంతం, పబ్లిక్ గార్డెన్‌కి మధ్య అనుసంధానంగా ఉంది. ఇక్కడో ఆసక్తికర అంశం ఏంటంటే.. ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జిని.. స్టేషన్ ప్లాట్‌ఫారమ్‌లలో దేనికీ అనుసంధానించలేదు. 50 సంవత్సరాల క్రితం నిర్మించిన బ్రిడ్జి కావడంతో ఇది శిథిలావస్థకు చేరుకుంది. పైగా ఈ బ్రిడ్జి.. స్టేషన్ లోని రైల్వే యార్డ్ లైన్ల మీదుగా ఉండటం వల్ల.. రైల్వే కార్యకలాపాలకు, ప్రజలకు ప్రాణ ప్రమాదాన్ని కలిగించే అవకాశముంది. అందుకే దీన్ని కూల్చి వేయాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు.

# గర్భిణి మృతదేహాన్ని ఊర్లోకి రానివ్వని గ్రామస్తులు.. మరీ ఇంత మూఢనమ్మకమా.. మీరసలు మనుషులేనా..?



హైదరాబాద్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తొమ్మిది నెలల గర్భిణి లలిత గుండెపోటుతో మరణించింది. అయితే, 'గ్రామ కీడు' అనే మూఢనమ్మకంతో గ్రామస్తులు ఆమె మృతదేహాన్ని ఊర్లోకి రానివ్వలేదు. ఓ రాజకీయ నాయకుడి అండతో కొందరు అడ్డుపడటంతో.. భర్త తన భార్య అంత్యక్రియలను ఊరి పొలిమేరల్లోనే చేయాల్సి వచ్చింది. ఆధునిక యుగంలోనూ మూఢనమ్మకాలు ఎంతటి అమానవీయతకు దారితీస్తాయో చెప్పే హృదయవిదారక ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలంలో వెలుగుచూసింది. ప్రాణం పోసే తల్లి, పుట్టబోయే బిడ్డతో సహా విగతజీవిగా మారితే.. కనీసం ఆమె సొంత గూటికి తీసుకెళ్లేందుకు గ్రామస్తులు ఒప్పుకోలేదు. 'గ్రామ కీడు' అనే సాకుతో గర్భిణి మృతదేహాన్ని ఊర్లోకి రాకుండా అడ్డుపడటం నాగరిక సమాజం తలదించుకునేలా చేస్తోంది. వివరాల్లోకి వెళితే... లింగగూడెం గ్రామానికి చెందిన లలిత తొమ్మిది నెలల నిండు గర్భిణి. మరో ప్రాణానికి జన్మనివ్వాల్సిన ఆమె.. ఆకస్మాత్తుగా గుండెపోటుకు గురై ఖమ్మం ఆసుపత్రిలో కన్నుమూసింది. ఆమె మరణంతో కుటుంబం శోకసంద్రంలో మునిగిపోగా.. కనీసం అంత్యక్రియలైనా గౌరవంగా నిర్వహించుకుందామన్న ఆశకు మూఢనమ్మకాలు అడ్డుగోడగా నిలిచాయి. ఊరికి చేరాల్సిన మృతదేహాన్ని గ్రామ శివారులోనే అడ్డుకోవడం అత్యంత దారుణం.గర్భిణి మృతదేహాన్ని గ్రామంలోకి తీసుకొస్తే ఊరికి ఆరిష్టం జరుగుతుందన్న అంధవిశ్వాసంతో.. కొంతమంది గ్రామస్థులు అమానుషంగా ప్రవర్తించారు. స్థానికంగా ఉండే ఓ రాజకీయ నాయకుడు, అతడి అండతో కొందరు వ్యక్తులు లలిత కుటుంబ సభ్యులను అడ్డుకుని శవాన్ని లోపలికి రానివ్వబోమని తేల్చిచెప్పారు. విగతజీవిగా ఉన్న భార్యను, పుట్టని బిడ్డను చూసుకుని కుమిలిపోతున్న ఆ భర్తకు, ఊరి పొలిమేరల్లో టెంట్ వేసి రోడ్డుపైనే భార్య మృతదేహాన్ని ఉంచాల్సిన దుస్థితి కల్పించారు. చివరకు మల్లన్న వాగు సమీపంలోని శ్మశానవాటికలో ఆమె అంత్యక్రియలు ముగిశాయి.చదువు, విజ్ఞానం పెరుగుతున్నా.. మనిషి టెక్నాలజీలో దూసుకెళ్తూ అంతరిక్షంలోకి అడుగుపెడుతున్నా.. ఇంకా ఇలాంటి మూఢనమ్మకాలతో మనుషుల మధ్య గోడలు కట్టడం శోచనీయం. ఒక గర్భిణి మరణిస్తే ఆమెకు గౌరవం ఇవ్వాల్సింది పోయి.. అపశకునంగా చూడటం సమాజంలోని నైతిక పతనాన్ని సూచిస్తోంది. తన కుటుంబాన్ని మానసిక క్షోభకు గురిచేసి, అంత్యక్రియలను అడ్డుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబం కన్నీటితో డిమాండ్ చేస్తోంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే కేవలం చట్టాలే కాదు, మనుషుల ఆలోచనా విధానంలోనూ మార్పు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# అవయవ దానంలో టాప్.. అయినా ఐదేళ్లలో 113 మంది మృతి.. తెలంగాణలో ఆందోళనకర గణాంకాలు



హైదరాబాద్: అవయవ దానంలో తెలంగాణ అగ్రస్థానంలో ఉన్నా.. గత ఐదేళ్లలో వెయిటింగ్ లిస్టులో ఉన్న 113 మంది రోగులు సరైన సమయంలో అవయవాలు అందక మరణించడం ఆందోళన కలిగిస్తోంది. ప్రజల్లో అవగాహన లోపం, బ్రెయిన్ డెడ్ అయినప్పుడు కుటుంబ సభ్యుల భావోద్వేగాలు అవయవ దానానికి ఆటంకాలుగా మారుతున్నాయి. సామాజిక బాధ్యతగా అవయవ దానాన్ని చూడాలని, ముందుగానే ప్రతిజ్ఞ చేసి కుటుంబ సభ్యులతో చర్చించాలని నిపుణులు సూచిస్తున్నారు.తెలంగాణ రాష్ట్రం అవయవ దానంలో దేశంలోనే అగ్రగామిగా నిలుస్తున్నప్పటికీ.. మరోవైపు వెయిటింగ్ లిస్టులో ఉన్న రోగుల మరణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. గత ఐదేళ్లలో (2020–2024) సరైన సమయంలో అవయవాలు అందక తెలంగాణలో సుమారు 113 మంది రోగులు ప్రాణాలు కోల్పోయినట్లు నేషనల్ రిజిస్ట్రీ పోర్టల్ డేటా వెల్లడించింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'జీవన్‌దాన్' కార్యక్రమం జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంటున్న తరుణంలో ఈ గణాంకాలు బయటకు రావడం గమనార్హం.పార్లమెంటులో సమర్పించిన నివేదిక ప్రకారం.. అవయవ మార్పిడి కోసం నిరీక్షిస్తూ మరణిస్తున్న వారి సంఖ్యలో 19 ప్రధాన రాష్ట్రాల్లో తెలంగాణ ఏడవ స్థానంలో ఉంది. ఢిల్లీ, మహారాష్ట్ర, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో ఈ సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ.. పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్‌లో ఒకటి, కర్ణాటకలో ఎనిమిది మరణాలు మాత్రమే నమోదు కావడం గమనార్హం. ప్రస్తుతం తెలంగాణలో 4 ప్రభుత్వ ఆసుపత్రులు, 37 ప్రైవేట్ ఆసుపత్రులు జీవన్‌దాన్ కింద నమోదై ఉన్నాయి. ఏటా రాష్ట్రంలో సుమారు 7,500 నుంచి 8,000 వరకు అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు జరుగుతున్నాయి.రాష్ట్రంలో వైద్య మౌలిక సదుపాయాలు, నిపుణులైన వైద్యులు ఉన్నప్పటికీ ప్రజల్లో అవగాహన లోపమే అతిపెద్ద సవాలుగా మారుతోందని జీవన్‌దాన్ ఉన్నతాధికారులు అభిప్రాయపడుతున్నారు. జీవన్‌దాన్ ప్రారంభమైన 12 ఏళ్ల చరిత్రలో అవయవ మార్పిడి ద్వారా ప్రాణాలు పొందిన రోగుల బంధువుల్లో ఒక్కరు కూడా తిరిగి అవయవ దానానికి ప్రతిజ్ఞ చేయకపోవడం విచారకరమని అధికారులు పేర్కొన్నారు. బ్రెయిన్ డెడ్ సంభవించినప్పుడు కుటుంబ సభ్యులు భావోద్వేగాలకు లోనై అవయవ దానానికి అంగీకరించకపోవడం వల్ల అనేక ప్రాణాలు పోతున్నాయి. అవయవ దానాన్ని కేవలం వైద్యపరమైన అంశంగా కాకుండా ఒక సామాజిక బాధ్యతగా చూడాలని హెల్త్‌కేర్ రిఫార్మ్స్ డాక్టర్స్ అసోసియేషన్ (%ఎ=ణూ%) అధ్యక్షుడు డాక్టర్ బందారి రాజ్‌కుమార్ సూచిస్తున్నారు. స్కూళ్లు, కాలేజీలు, మతపరమైన సంస్థల ద్వారా క్షేత్రస్థాయిలో అవగాహన పెంచాలని ఆయన కోరారు. అలాగే దాతల కుటుంబాలతో సున్నితంగా మాట్లాడటానికి ఆసుపత్రుల్లో శిక్షణ పొందిన కౌన్సెలింగ్ బృందాల అవసరం ఉందని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు జి. శ్రీనివాస్ తెలిపారు. ప్రస్తుతం వందలాది మంది రోగులు అవయవాల కోసం నిరీక్షిస్తున్నారు. ప్రజలు తమ అవయవాలను దానం చేస్తామని ముందుగానే ప్రతిజ్ఞ చేయడం, ఆ విషయాన్ని తమ కుటుంబ సభ్యులతో చర్చించడం ద్వారా మాత్రమే ఈ నిరీక్షణ మరణాలను అరికట్టవచ్చునని అంటున్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# 325 డ్రైవర్ పోస్టులను భర్తీకి గ్రీన్ సిగ్నల్.. పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డుకు సుప్రీం కీలక ఆదేశం

హైదరాబాద్: తెలంగాణ పోలీస్ డ్రైవర్ ఉద్యోగాల నియామక ప్రక్రియలో కీలక మలుపు చోటుచేసుకుంది. డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్ గడువు ముగిసిన అభ్యర్థులను అనర్హులుగా ప్రకటించడాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది. హైకోర్టు తీర్పును కొట్టివేస్తూ.. మూడు నెలల్లోగా నియామక ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించింది.తెలంగాణ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (%ఖీూ=దీ%) చేపట్టిన డ్రైవర్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో కీలక మలుపు చోటుచేసుకుంది. పోలీస్ ట్రాన్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్, ఫైర్ సర్వీస్ డిపార్ట్‌మెంట్‌లలో 325 డ్రైవర్ పోస్టుల భర్తీకి సంబంధించి గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేసింది. జస్టిస్ అహసానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టిలతో కూడిన ధర్మాసనం ఈ నియామక ప్రక్రియను మూడు నెలల్లోపు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి, రిక్రూట్‌మెంట్ బోర్డుకు స్పష్టమైన




ఆదేశాలు జారీ చేసింది.ఈ వివాదానికి ప్రధాన కారణం నోటిఫికేషన్‌లో పేర్కొన్న 'డ్రైవింగ్ లైసెన్స్' నిబంధన. 2022లో విడుదలైన నోటిఫికేషన్ల ప్రకారం.. అభ్యర్థులకు దరఖాస్తు నాటికి కనీసం రెండేళ్ల పాటు నిరంతరంగా కొనసాగిన డ్రైవింగ్ లైసెన్సు ఉండాలనే షరతును బోర్డు విధించింది. అయితే లైసెన్సు గడువు ముగిసి, రెన్యువల్ చేయించుకోవడంలో జాప్యం జరిగిన అభ్యర్థులను బోర్డు అనర్హులుగా ప్రకటించింది. దీనిపై అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించగా.. మోటారు వాహన సవరణ చట్టం-2019 ప్రకారం గడువు ముగిసిన ఏడాదిలోపు రెన్యువల్‌కు అవకాశమున్నందున వారిని అనుమతించాలని హైకోర్టు తీర్పు ఇచ్చింది.హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన ఈ తీర్పును సవాలు చేస్తూ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. బోర్డు తరపు న్యాయవాదులు తమ వాదనలో ఒక కీలకమైన సాంకేతిక అంశాన్ని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. మోటారు వాహన చట్టం ప్రకారం రెన్యువల్‌కు గడువు ఉన్నప్పటికీ.. ఆ రెన్యువల్ అనేది దరఖాస్తు చేసుకున్న తేదీ నుంచి మాత్రమే వర్తిస్తుందని, పాత లైసెన్స్ గడువు ముగిసిన తేదీ నుంచి అది నిరంతరంగా కొనసాగినట్లు చట్టం పరిగణించదని వివరించారు. ఈ గ్యాప్ ఉన్న సమయంలో అభ్యర్థికి చెల్లుబాటు అయ్యే లైసెన్స్ లేనట్లేనని బోర్డు వాదించింది.ఈ వాదనలతో సుప్రీంకోర్టు ఏకీభవించింది. లైసెన్స్ గడువు ముగిసిన తర్వాత అది 'నిరంతరాయంగా' ఉన్నట్లు భావించలేమని స్పష్టం చేస్తూ హైకోర్టు తీర్పును రద్దు చేసింది. ఈ నిర్ణయంతో నోటిఫికేషన్ నిబంధనల ప్రకారం అర్హత సాధించిన అభ్యర్థులకు ఊరట లభించింది. దాదాపు రెండేళ్లుగా న్యాయపరమైన చిక్కుల్లో ఆగిపోయిన 325 డ్రైవర్ పోస్టుల భర్తీకి ఇప్పుడు మార్గం సుగమమైంది. అత్యున్నత న్యాయస్థానం విధించిన మూడు నెలల గడువులోగా నియామక పత్రాలు అందుతాయని అభ్యర్థులు ఆశిస్తున్నారు.

# ఆ జిల్లాకు మామూలు అదృష్టం కాదు కదా..




హైదరాబాద్: తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లాలో రూ.908.15 కోట్ల వ్యయంతో పీరియాడికల్ ఓవర్ హాలింగ్ (పీవోహెచ్) ప్రాజెక్టు ఏర్పాటుకు కేంద్రం అంగీకారం తెలిపింది. దీనికోసం 409 ఎకరాల భూమిని కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ప్రాజెక్టును మహబూబాబాద్‌లోనే ఏర్పాటు చేయాలని స్థానిక నాయకుల విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.908 కోట్లకు పైగా కేటాయించింది. త్వరలోనే సమగ్ర సర్వే నిర్వహించనున్నారు.కేంద్ర ప్రభుత్వం రోడ్డు, రైల్వేల విస్తరణ మీద దృష్టి సారించింది. వాటి అభివృద్ధి, కొత్త వాటి నిర్మాణం కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోంది. వందే భారత్ రైళ్ల కూడా భారీగా ఖర్చు పెడుతోంది. ఈ క్రమంలో కేంద్ర రైల్వే శాఖ తెలంగాణకు శుభవార్త చెప్పింది. ఆ జిల్లాలో పీరియాడికల్ ఓవర్ హాలింగ్ ప్రాజెక్టును ఏర్పాటు చేయడానికి అంగీకారం తెలిపింది. ఇందుకోసం ఆ జిల్లాలో 409 ఎకరాల భూమిని కేటాయిస్తూ.. ఉత్తర్వులు జారీ చేసింది.మహబూబాబాద్ జిల్లా ప్రజలకు శుభవార్త.. ఆ ఏరియాలో 409 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో.. రూ.908.15 కోట్ల ఖర్చుతో పీరియాడికల్ ఓవర్ హాలింగ్ ప్రాజెక్ట్ ఏర్పాటు కానుంది. దీనికి భూమిని కేటాయిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వరంగల్-మహబూబాబాద్ ప్రాంతాల మధ్యన ఈ ప్రాజెక్టును ఏర్పాటు చేస్తామని కేంద్ర ప్రభుత్వం గతంలోనే ప్రకటించడమే కాక దీనికి రూ.908.15 కోట్లను కేటాయించింది.వందే భారత్ మెగా మెయింటెనెన్స్ పీరియాడికల్ ఓవర్ హాలింగ్ ప్రాజెక్ట్‌ని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని నష్కల్ సమీపంలో ఏర్పాటు చేయాల్సిందిగా.. ఎంపీ కడియం కావ్య కోరారు. దీంతో ఈ ప్రాజెక్టు మహబూబాబాద్ నుంచి తరలిపోతుందని కొన్నాళ్ల పాటు జోరుగా ప్రచారం సాగింది. దీంతో విపక్ష పార్టీలు, విద్యార్థి, ప్రజా సంఘాలు ఆందోళనకు దిగాయి. వివాదం కాస్త పెద్దదిగా మారేందుకు అవకాశం ఉండటంతో వెంటనే అప్రమత్తమైన మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యే భుక్యా మురళీ నాయక్.. రంగంలోకి దిగారు. పీవోహెచ్‌ని మహబూబాబాద్‌లోనే ఏర్పాటు చేయాల్సిందిగా కోరి.. అందుకు గల అనుకూలమైన పరిస్థితులు, ప్రభుత్వ భూముల లభ్యత వివరాలను సీఎంకి అందించారు.వీరి విజ్ఞప్తి మీద సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం మహబూబాబాద్ ప్రాంతంలో పీవోహెచ్ ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేసింది. ఆపై ప్రాజెక్టుకు అవసరమైన భూమిని కేటాయించింది. ఈ మేరకు మహబూబాబాద్ దగ్గరలోని అనంతారం రైల్వే ట్రాక్ సమీపంలో మొత్తం 409.01 ఎకరాల భూమిని రైల్వే శాఖకు అప్పగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ చేశారు. రైల్వే పీవోహెచ్ ప్రాజెక్టుకు భూమి కేటాయించడంతో.. త్వరలోనే రైల్వే ఉన్నతాధికారులు సమగ్ర సర్వే నిర్వహించనున్నారు.

# 50 ఏళ్ల అనుబంధానికి ముగింపు.. నగరంలోని ఆ ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఇక కనిపించదు..

హైదరాబాద్: దక్షిణ మధ్య రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. నాంపల్లి రైల్వే స్టేషన్‌లో 50 ఏళ్ల నాటి పాత ఫుట్ ఓవర్ బ్రిడ్జిని కూల్చివేయాలని నిర్ణయించింది. శిథిలావస్థకు చేరుకున్న ఈ బ్రిడ్జి వల్ల ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలుగా తొలగించాలని భావిస్తున్నారు. డిసెంబర్ 20 నుంచి 23 మధ్య తొలగింపు పనులు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా భద్రతా ఏర్పాట్లు చేస్తామని అధికారులు తెలిపారు.రైల్వే స్టేషన్లలో సౌకర్యాలను మెరుగుపరచడం కోసం కేంద్ర రైల్వే శాఖ అమృత్ భారత్ స్టేషన్ పథకాన్ని అమలు చేస్తోంది. దీని ద్వారా రైల్వే స్టేషన్లలో అత్యాధునిక సౌకర్యాలు కల్పించడంతో పాటు పాత వాటిని అభివృద్ధి చేస్తున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న పలు రైల్వే స్టేషన్లను ఈ పథకానికి ఎంపిక చేశారు. తెలంగాణలో 42 స్టేషన్లు ఈ పథకం కింద ఎంపికవ్వగా.. ప్రస్తుతం వాటిల్లో పనులు శరవేగంగా సాగుతున్నాయి. రైల్వే స్టేషన్లలో మెరుగైన సౌకర్యాల కల్పనతో పాటుగా.. ప్రజలకు భద్రత కల్పించేందుకు కూడా కీలక చర్యలు తీసుకుంటున్నారు అధికారులు. ఈక్రమంలో నగరంలో సుమారు 50 సంవత్సరాల క్రితం నిర్మించిన పాత ఫుట్ ఓవర్ బ్రిడ్జిని కూల్చేసేందుకు అధికారులు రెడీ అవుతున్నారు.దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. ప్రయాణికులకు భద్రత కల్పించేందుకు గాను.. పాత,




శిథిలావస్థకు చేరుకున్న నిర్మాణాలను తొలగిస్తోంది. దీనిలో భాగంగా.. హైదరాబాద్ నగరంలోని నాంపల్లి రైల్వే స్టేషన్‌లో.. బేగంపేట వైపు ఉన్న పాత ఫుట్ ఓవర్ బ్రిడ్జిని కూల్చివేయాలని ప్రణాళిక రెడీ చేసింది. శిథిలావస్థకు చేరుకున్న ఈ పాత బ్రిడ్జి వల్ల ఊహించని ప్రమాదం ఎదురయ్యే అవకాశాన్ని నివారించడానికి ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా దీన్ని కూల్చి వేయాలని నిర్ణయం తీసుకున్నారు.డిసెంబర్ 20 నుంచి 23 తేదీల మధ్య ఈ బ్రిడ్జిని తొలగిస్తారు. వంతెన తొలగింపు నేపథ్యంలో.. ప్రజలకు ఇబ్బంది కలగకుండా అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేయడమే కాక ఆంక్షలు అమలు చేస్తామని.. అలానే రైళ్ల కార్యకలాపాలు నియంత్రిస్తామని అధికారులు తెలిపారు. బ్రిడ్జి కూల్చివేత కోసం.. సంబంధిత రైల్వే విభాగంతో సమన్వయం చేసుకుని పనులు నిర్వహిస్తామని రైల్వే అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కలిగే తాత్కాలిక అసౌకర్యానికి విచారం వ్యక్తం చేసిన రైల్వే అధికారులు.. ప్రజల నుంచి సహకారం కోరుతున్నారు.సుమారు 5 దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జి.. నగరంలోని రెడ్ హిల్స్ ప్రాంతం, పబ్లిక్ గార్డెన్‌కి మధ్య అనుసంధానంగా ఉంది. ఇక్కడో ఆసక్తికర అంశం ఏంటంటే.. ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జిని.. స్టేషన్ ప్లాట్‌ఫారమ్‌లలో దేనికీ అనుసంధానించలేదు. 50 సంవత్సరాల క్రితం నిర్మించిన బ్రిడ్జి కావడంతో ఇది శిథిలావస్థకు చేరుకుంది. పైగా ఈ బ్రిడ్జి.. స్టేషన్ లోని రైల్వే యార్డ్ లైన్ల మీదుగా ఉండటం వల్ల.. రైల్వే కార్యకలాపాలకు, ప్రజలకు ప్రాణ ప్రమాదాన్ని కలిగించే అవకాశముంది. అందుకే దీన్ని కూల్చి వేయాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు.

# గర్భిణి మృతదేహాన్ని ఊర్లోకి రానివ్వని గ్రామస్తులు.. మరీ ఇంత మూఢనమ్మకమా.. మీరసలు మనుషులేనా..?



హైదరాబాద్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తొమ్మిది నెలల గర్భిణి లలిత గుండెపోటుతో మరణించింది. అయితే, 'గ్రామ కీడు' అనే మూఢనమ్మకంతో గ్రామస్తులు ఆమె మృతదేహాన్ని ఊర్లోకి రానివ్వలేదు. ఓ రాజకీయ నాయకుడి అండతో కొందరు అడ్డుపడటంతో.. భర్త తన భార్య అంత్యక్రియలను ఊరి పొలిమేరల్లోనే చేయాల్సి వచ్చింది. ఆధునిక యుగంలోనూ మూఢనమ్మకాలు ఎంతటి అమానవీయతకు దారితీస్తాయో చెప్పే హృదయవిదారక ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలంలో వెలుగుచూసింది. ప్రాణం పోసే తల్లి, పుట్టబోయే బిడ్డతో సహా విగతజీవిగా మారితే.. కనీసం ఆమె సొంత గూటికి తీసుకెళ్లేందుకు గ్రామస్తులు ఒప్పుకోలేదు. 'గ్రామ కీడు' అనే సాకుతో గర్భిణి మృతదేహాన్ని ఊర్లోకి రాకుండా అడ్డుపడటం నాగరిక సమాజం తలదించుకునేలా చేస్తోంది. వివరాల్లోకి వెళితే... లింగగూడెం గ్రామానికి చెందిన లలిత తొమ్మిది నెలల నిండు గర్భిణి. మరో ప్రాణానికి జన్మనివ్వాల్సిన ఆమె.. ఆకస్మాత్తుగా గుండెపోటుకు గురై ఖమ్మం ఆసుపత్రిలో కన్నుమూసింది. ఆమె మరణంతో కుటుంబం శోకసంద్రంలో మునిగిపోగా.. కనీసం అంత్యక్రియలైనా గౌరవంగా నిర్వహించుకుందామన్న ఆశకు మూఢనమ్మకాలు అడ్డుగోడగా నిలిచాయి. ఊరికి చేరాల్సిన మృతదేహాన్ని గ్రామ శివారులోనే అడ్డుకోవడం అత్యంత దారుణం.గర్భిణి మృతదేహాన్ని గ్రామంలోకి తీసుకొస్తే ఊరికి అరిష్టం జరుగుతుందన్న అంధవిశ్వాసంతో.. కొంతమంది గ్రామస్థులు అమానుషంగా ప్రవర్తించారు. స్థానికంగా ఉండే ఓ రాజకీయ నాయకుడు, అతడి అండతో కొందరు వ్యక్తులు లలిత కుటుంబ సభ్యులను అడ్డుకుని శవాన్ని లోపలికి రానివ్వబోమని తేల్చిచెప్పారు. విగతజీవిగా ఉన్న భార్యను, పుట్టని బిడ్డను చూసుకుని కుమిలిపోతున్న ఆ భర్తకు, ఊరి పొలిమేరల్లో టెంట్ వేసి రోడ్డుపైనే భార్య మృతదేహాన్ని ఉంచాల్సిన దుస్థితి కల్పించారు. చివరకు మల్లన్న వాగు సమీపంలోని శ్మశానవాటికలో ఆమె అంత్యక్రియలు ముగిశాయి.చదువు, విజ్ఞానం పెరుగుతున్నా.. మనిషి టెక్నాలజీలో దూసుకెళ్తూ అంతరిక్షంలోకి అడుగుపెడుతున్నా.. ఇంకా ఇలాంటి మూఢనమ్మకాలతో మనుషుల మధ్య గోడలు కట్టడం శోచనీయం. ఒక గర్భిణి మరణిస్తే ఆమెకు గౌరవం ఇవ్వాల్సింది పోయి.. అపశకునంగా చూడటం సమాజంలోని నైతిక పతనాన్ని సూచిస్తోంది. తన కుటుంబాన్ని మానసిక క్షోభకు గురిచేసి, అంత్యక్రియలను అడ్డుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబం కన్నీటితో డిమాండ్ చేస్తోంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే కేవలం చట్టాలే కాదు, మనుషుల ఆలోచనా విధానంలోనూ మార్పు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# అవయవ దానంలో టాప్.. అయినా ఐదేళ్లలో 113 మంది మృతి.. తెలంగాణలో ఆందోళనకర గణాంకాలు

హైదరాబాద్: అవయవ దానంలో తెలంగాణ అగ్రస్థానంలో ఉన్నా.. గత ఐదేళ్లలో వెయిటింగ్ లిస్టులో ఉన్న 113 మంది రోగులు సరైన సమయంలో అవయవాలు అందక మరణించడం ఆందోళన కలిగిస్తోంది. ప్రజల్లో అవగాహన లోపం, బ్రెయిన్ డెడ్ అయినప్పుడు కుటుంబ సభ్యుల భావోద్వేగాలు అవయవ దానానికి ఆటంకాలుగా మారుతున్నాయి. సామాజిక బాధ్యతగా అవయవ దానాన్ని చూడాలని, ముందుగానే ప్రతిజ్ఞ చేసి కుటుంబ సభ్యులతో చర్చించాలని నిపుణులు సూచిస్తున్నారు.తెలంగాణ రాష్ట్రం అవయవ దానంలో దేశంలోనే అగ్రగామిగా నిలుస్తున్నప్పటికీ.. మరోవైపు వెయిటింగ్ లిస్టులో ఉన్న రోగుల మరణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. గత ఐదేళ్లలో (2020-2024) సరైన సమయంలో అవయవాలు అందక తెలంగాణలో సుమారు 113 మంది రోగులు ప్రాణాలు కోల్పోయినట్లు నేషనల్ రిజిస్ట్రీ పోర్టల్ డేటా వెల్లడించింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'జీవన్‌దాన్' కార్యక్రమం జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంటున్న తరుణంలో ఈ గణాంకాలు బయటకు రావడం గమనార్హం.పార్లమెంటులో సమర్పించిన నివేదిక ప్రకారం.. అవయవ మార్పిడి కోసం నిరీక్షిస్తూ మరణిస్తున్న వారి సంఖ్యలో 19 ప్రధాన రాష్ట్రాల్లో తెలంగాణ ఏడవ స్థానంలో ఉంది. ఢిల్లీ, మహారాష్ట్ర, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో ఈ సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ.. పొరుగు రాష్ట్రాలైన




